# మనదేశం

1. ప్రపంచంలో అతిపెద్ద విస్తీర్ణం గల దేశాల్లో భారతదేశ స్థానం ?
   ఎ) 5వ  బి) 6వ  సి) 7వ  డి) 9వ
2. భారతదేశ భూవిస్తీర్ణం ?
   ఎ) 5.28 మిలియన్ చ.కి.మీ  బి) 3.28 మి.చ.కీ.మీ
   సి) 2.75 మి.చ.కీ.మీ  డి) 4.25 మి.చ.కీ.మీ
3. క్రింది వాటిలో భారతదేశం మధ్యగుండా వెళుతున్న రేఖ ?
   ఎ) భూమధ్య రేఖ  బి) మకర రేఖ  సి) కర్కాటక రేఖ  డి) గ్రీనీచ్ రేఖ
4. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనాభా ?
   ఎ) 102.7 కోట్లు  బి) 127.2కోట్లు  సి) 101.6 కోట్లు  డి) 116.3 కోట్లు
5. కాశ్మీర్ నుండి కన్యాకుమారికి మధ్యగల దూరం ?
   ఎ) 2933 కి.మీ  బి) 3214 కి.మీ  సి) 2914 కి.మీ  డి) 3233 కి.మీ
6. హిమాలయాలు ఎన్ని కి.మీ. పొడవున వ్యాపించి ఉన్నాయి ?
   ఎ) 2240  బి) 2340  సి) 2400  డి) 2540
7. ద్వీపకల్ప పీఠభూమి ఉత్తరభాగాన్ని ఎలా పిలుస్తారు ?
   ఎ) మాల్వా పీఠభూమి  బి) చోటానాగ్ పూర్ పీఠభూమి
   సి) దక్కన్ పీఠభూమి  డి) వింద్యా పీఠభూమి.
8. మాల్వా పీఠభూమి, దక్కన్ పీఠభూమిని వేరుచేస్తున్న నది ?
   ఎ) తపతి  బి) నర్మద  సి) లూనీ  డి) గోదావరి
9. తూర్పు కనుమలు, పశ్చిమ కనుమలు ఎక్కడ కలుస్తాయి ?
   ఎ) యాలకుల కొండల దగ్గర  బి) అన్నామలై కొండల వద్ద
   సి) నీలగిరి కొండల వద్ద  డి) నల్లమల కొండల దగ్గర
10. తూర్పు, పశ్చిమ తీర మైదానాలు ఎక్కడ కలుస్తాయి ?
   ఎ) రామేశ్వరం  బి) తిరువనంత పురం  సి) మాహి  డి) కన్యాకుమారి
11. మిక్కిలి సారవంతమైన నేలలు ?
   ఎ) ఒండ్రు మట్టి నేలలు  బి) ఎర్ర మట్టి నేలలు
   సి) నల్లరేగడి నేలలు  డి) పైవన్నీ
12. మెత్తని ఇనుప పదార్థం ఏ నేలల్లో ఎక్కువగా ఉంటుంది ?
   ఎ) ఇసుక నేలలు  బి) ఎర్ర మట్టి నేలలు  సి) నల్ల రేగడి నేలలు  డి) ఒండ్రు నేలలు

SAKSHI

13. ఏ నేలల్లో పొటాష్, ఫాస్ఫారిక్ ఆమ్లములు ఎక్కువగా ఉంటాయి ?

ఎ) ఒండ్రు నేలలు బి) నల్ల రేగడి నేలలు సి) ఎర్ర నేలలు డి) ఇసుక నేలలు

14. దక్షిణ భారతదేశం ఏ శీతోష్ణస్థితి ప్రాంతంలో ఉంది ?

ఎ) సమశీతోష్ణ మండలం బి) ఉష్ణ మండలం

సి) ఆయన రేఖా మండలం డి) శీతల మండలం

15. అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం ?

ఎ) ఆంధ్ర ప్రదేశ్ బి) అరుణాచల్ ప్రదేశ్ సి) ఉత్తర ప్రదేశ్ డి) మధ్య ప్రదేశ్

16. బంగారు గనులకు ప్రసిద్ధి చెందని ప్రాంతం ?

ఎ) బెంగళూరు బి) కోయం బత్తూరు సి) కోజికోడు డి) సింగ్‌భమ్

17. భారతదేశం ఏ ఖనిజ ఉత్పత్తిలో ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంది ?

ఎ) బాక్సైట్ బి) జిప్సం సి) అభ్రకం డి) నేలబొగ్గు

18. రాజస్థాన్ లో అధికంగా లభించే ఖనిజం ?

ఎ) ఇనుము బి) జిప్సం సి) అభ్రకం డి) బాక్సైట్

19. మనరాష్ట్ర జంతువు ?

ఎ) పులి బి) ఆవు సి) కృష్ణజింక డి) సింహం

20. దిల్వారా జైన్ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి ? (టెట్ – జూలై 2011)

ఎ) హార్యానా బి) పంజాబ్ సి) తమిళనాడు డి) రాజస్థాన్

21. మన రాజ్యాంగం ఎన్ని భాషలను గుర్తించింది ?

ఎ) 22 బి) 24 సి) 18 డి) 20

22. 'మౌంట్ అబూ' ఏ పర్వతాల్లో ఉంది ?

ఎ) హిమాలయాలు బి) ఆరావళి సి) వింధ్యా డి) సాత్పురా

**జవాబులు**

1) సి 2) బి 3) సి 4) ఎ 5) బి 6) సి 7) ఎ 8) బి 9) సి 10) డి 11) ఎ 12) సి 13) ఎ 14) బి 15) డి 16) ఎ 17) సి 18) బి 19) సి 20) డి 21) ఎ 22) బి